# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 119 శుక్రవారం 06-02-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## 29 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ఆశీర్వదించండి.



హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్ధన.

నెమ్మది దేవమణి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 05 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోన 29 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డులోని పెద్దల సహకారంతో కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 29 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నెమ్మది దేవమణి ప్రకాశ్ బాబు అన్నారు. గురువారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి 29 వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. 29 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పారా వెంకటేశ్వర్లు, ఒంటి పులి గోపయ్య ,పుల్లయ్య, ఒంటి పులి రమాదేవి, ఒంటి పులి శ్రీనివాస్, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 4 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా, నన్ను ఆశీర్వదించండి.



కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్ధన.

పుట్టబంతి శిరీష ఎల్లయ్య .

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ తమ్మర. ఫిబ్రవరి 05 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోన 04 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డులోని పెద్దల సహకారంతో కృషి చేస్తానని, నన్ను మీ తోబుట్టుగా ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ 04వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుట్టబంతి శిరీష ఎల్లయ్య అన్నారు. గురువారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మున్సిపల్ లో మన వార్డు తరపున డిమాండ్ చేసి పెద్ద మొత్తం నిధుల తో వార్డు అభివృద్ధికి పాటు పడతానని, పెద్దల పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి 04 వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. 04వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తి దారుల

సంఘం డైరెక్టర్ లకు శిక్షణ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 05 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల

నాబార్డు సహకారంతో ఇంటి గ్రేటర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో భానుపూరి డైరీ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థ డైరెక్టర్ల కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమములో భాగంగా

చిలుకూరు మండల కేంద్రం లో గురువారం పశువైద్య శాల లో ఏర్పాటు చేసిన మూడవ రోజు శిక్షణ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా

పశు వైద్యాధికారి వీరారెడ్డి పాల్గొని డైరెక్టర్లు కు శిక్షణ ఇవ్వడం జరిగింది.

పాడి పరిశ్రమ అభివృద్ధి గురుంచి ఈ శిక్షణలో డైరెక్టర్లు అవగాహన చేసుకుని ఎఫ్ పి ఓ ను బలోపేతం చేయుటకు సిద్ధంగా ఉండాలని కోరినారు.

ఎఫ్ పి ఓ ద్వారా ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వహించవచ్చని అందుకు డైరెక్టర్ల మీద చాలా బాధ్యతలు ఉన్నాయని తెలియజేసినారు.

చిలుకూరు మండలంలో పాడి పశువులు గననియంగా ఉన్నాయని పాడి రైతులకు ఎఫ్ పి ఓ ద్వారా అన్ని విధాల ప్రోత్సాహం సహకారం అందుతాయని తెలియజేయాలని అన్నారు.

ఈ శిక్షణ ద్వారా మంచి అవగాహన కలుగుతుందని ఇలాంటి శిక్షణలు కొనసాగాలని సూచించి

ఈ ఓ నంద్యాల అఖిల్ రెడ్డి మాట్లాడుతూ

2 లో

## ఇందిరానగర్ అంటేనే మోరీలు రోడ్లు కాదు విలువలతో కూడిన...



గౌరవ జీవించే హక్కు ఇదే ఇందిరానగర్ అంటేనే కాంగ్రెస్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -

గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ముంబరంగా ప్రచారం చేయడం జరుగుతుంది. నేరుగా కాలనీవాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు రేపు ఎన్నికల అనంతరం మీ సమస్యలు పరిష్కారం చేయడానికి నేనే ముందుండి సమస్యను పరిష్కారం చేస్తాను అని 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రామరాజు ప్రచారం భాగంగా కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలే ప్రవీణ్. శ్రీనివాసులు. షాకీర్. ఆనంద్. వంశీ యాదవ్. రామకృష్ణ. రమేష్. మహేష్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## టీఎస్ జెఏ సూర్యాపేట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నామా వేణు నియామకం



క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట ఫిబ్రవరి 05

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన నామా వేణు నియమితులయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరు యాదగిరి గురువారం ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు అదేవిధంగా రాష్ట్ర కమిటీ, ఉమ్మడి జిల్లా, సూర్యాపేట జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు. టీఎస్ జే ఏ ఏర్పడిన నాటినుండి జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అహర్నిశలు కృషి చేస్తుండడంతో తాను టీఎస్ జే ఏ కార్యక్రమాలు చూసి ఆకర్షితుడినై యూనియన్ లో చేరానని తెలిపారు.

## 3వ వార్డ్ లో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగూరి గోపి.



వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.

హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.

3వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగూరి గోపి .

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, తమ్మరబండ పాలెం . ఫిబ్రవరి 05 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ తమ్మర బండపాలెం 3వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగూరి గోపి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డులో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ నన్ను ఆశీర్వదించండి వార్డు అభివృద్ధికి సహకరించండి అని అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయత గా పలకరిస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మన కోదాడ మున్సిపాలిటీ ని మరియు అందులో గల ప్రతి వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించుటకు మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరపాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతరం మన నియోజకవర్గ అభివృద్ధి ని రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కొన్ని వేల కోట్ల నిధులను సమకూర్చి, సమకూరుస్తూ మన నియోజకవర్గంలో కోదాడ మున్సిపాలిటీ మన రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నిత్యం అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్న మన ప్రియతమ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈ వార్డుని అభివృద్ధి పథంలో నడిపించడానికి మా వంతు కర్తవ్యంగా, మా బాధ్యతగా కృషి చేస్తామని, ఈ వార్డులో గల ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను. మరియు నా గెలుపునకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలుపెరగని పోరాటం చేస్తున్నందుకు ఒకరికి ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగూరు గోపి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళ సోదరి సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తా.



వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తా ఆశీర్వదించండి.

హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్ధన.

వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 05 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ కోదాడ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి కృషి చేస్తానని 23 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం 23 వ వార్డులో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంసందర్భంగా 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థ వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలుగా కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని, తెలిపారు 23 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గతంలో వార్డు సభ్యులుగా నా భర్త స్వర్గీయ వాడపల్లి వెంకటేశ్వర్లు ఎంతో అభివృద్ధి చేశారని ఆమె గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో వాడపల్లి స్టాలిన్, రాయపూడి వెంకటనారాయణ, శ్రీనివాస్, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి పుట్ట బంతి తిరుపతిరావు విస్తృత ప్రచారం






ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.

ఓటు బాధ్యత మీది అభివృద్ధి బాధ్యత నాది.

అభ్యర్థి పుట్ట బంతి తిరుపతిరావు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 05 ( గురునాథం జిల్లా బ్యూరో )

కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 2 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పుట్ట బంతి తిరుపతిరావు కౌన్సిలర్ అభ్యర్థి ప్రచారం లో దూసుకెళుతున్నారు. ఓటు వేయండి...గెలిపించండి....ఓటు మీది అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నా అన్నారు. అభివృద్ధి పథంలో నడిపిస్తా అన్నారు.అభివృద్ధిని ఆదరించి గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు.స్థానిక నాయకులు కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తి దారుల



సంఘం డైరెక్టర్ లకు శిక్షణ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 05 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల

నాబార్డు సహకారంతో ఇంటి గ్రేటర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో భానుపూరి డైరీ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థ డైరెక్టర్ల కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమములో భాగంగా

చిలుకూరు మండల కేంద్రం లో గురువారం పశువైద్య శాల లో ఏర్పాటు చేసిన మూడవ రోజు శిక్షణ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా

పశు వైద్యాధికారి వీరారెడ్డి పాల్గొని డైరెక్టర్లు కు శిక్షణ ఇవ్వడం జరిగింది.

పాడి పరిశ్రమ అభివృద్ధి గురుంచి ఈ శిక్షణలో డైరెక్టర్లు అవగాహన చేసుకుని ఎఫ్ పి ఓ ను బలోపేతం చేయుటకు సిద్ధంగా ఉండాలని కోరినారు.

ఎఫ్ పి ఓ ద్వారా ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వహించవచ్చని అందుకు డైరెక్టర్ల మీద చాలా బాధ్యతలు ఉన్నాయని తెలియజేసినారు.

చిలుకూరు మండలంలో పాడి పశువులు గననియంగా ఉన్నాయని పాడి రైతులకు ఎఫ్ పి ఓ ద్వారా అన్ని విధాల ప్రోత్సాహం సహకారం అందుతాయని తెలియజేయాలని అన్నారు.

ఈ శిక్షణ ద్వారా మంచి అవగాహన కలుగుతుందని ఇలాంటి శిక్షణలు కొనసాగాలని సూచించి

ఈ ఓ నంద్యాల అఖిల్ రెడ్డి మాట్లాడుతూ

ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎఫ్ పి ఓ ద్వారా పాడి రైతులను బలోపేతం చేసి రైతులకు కావలసిన వనరులను సమకూర్చుకోవచ్చని అందుకు పాడి రైతులందరూ కూడా సభ్యులుగా చేరి రైతు లు అభివృద్ధి మరియు సంస్థను బలపడడానికి సహకరించాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ డైరెక్టర్లు

కొడారు రాము,

నెల్లూరి నాగేశ్వర రావు, కందుకూరి కృష్ణమూర్తి, పులగం ప్రభాకర్,ఉపేందర్, స్వాతి, శిరీష,లు పాల్గొన్నారు.

# లివర్ క్లీనింగ్‌కు అద్భుతమైన ఆహార చిట్కాలు.

షుగర్ వస్తే చాలా సమస్యలొస్తాయి. మనకి తెలియకుండానే లోలోపలే అవయవాలన్నింటినీ డ్యామేజ్ చేసే శక్తి షుగర్‌కి ఉంది. ఈ సమస్య రాగానే చాలా మంది కంగారుపడిపోతుంటారు. ఎలాంటి లక్షణాలు లేకుండానే లోలోలపలే బాడీని డ్యామేజ్ చేస్తాయి. అందుకే, ముందునుంచీ అలర్ట్‌గా ఉండాలి. అయితే, షుగర్ ఉన్నవారికి లివర్, కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు వీటిని కాపాడుకునేందుకు ముందునుంచీ సరైన డైట్ మెంటెయిన్ చేయడం చాలా ముఖ్యం. లివర్ ప్రాబ్లమ్స్ నేటి కాలంలో పెరిగిపోయాయి. అదే షుగర్ ఉంటే ఆ సమస్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే, కాలేయాన్ని కాపాడుకునేందుకు సరైన డైట్ మెంటెయిన్ చేయాలి. కొన్ని ఫుడ్స్‌ని డైట్‌లో యాడ్ చేస్తే లివర్‌లో ఎలాంటి చెత్త పేరుకుపోకుండా ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలకి హాని కలిగించదు. ఇది రోజూ మీ కిడ్నీలు, లివర్‌ని సైలెంట్‌గానే పాడు చేస్తుంది. దీంతో ఫ్యాటీ లివర్ వంటి సమస్య వస్తుంది. ఆ ప్రమాదం రాకుండా ఉండేందుకు కొన్ని ఫుడ్స్‌ని మన డైట్‌లో యాడ్ చేయాలని డయాబెటిస్ రివర్సల్ స్పెషలిస్ట్ డాక్టర్ ఆకర్షక్ చెబుతున్నారు.

# పాల ఉత్పత్తి దారుల



సంఘం డైరెక్టర్ లకు శిక్షణ...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 05 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల

నాబార్డు సహకారంతో ఇంటి గ్రేటర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో భానుపూరి డైరీ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థ డైరెక్టర్ల కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమములో భాగంగా

చిలుకూరు మండల కేంద్రం లో గురువారం పశువైద్య శాల లో ఏర్పాటు చేసిన మూడవ రోజు శిక్షణ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా

పశు వైద్యాధికారి వీరారెడ్డి పాల్గొని డైరెక్టర్లు కు శిక్షణ ఇవ్వడం జరిగింది.

పాడి పరిశ్రమ అభివృద్ధి గురుంచి ఈ శిక్షణలో డైరెక్టర్లు అవగాహన చేసుకుని ఎఫ్ పి ఓ ను బలోపేతం చేయుటకు సిద్ధంగా ఉండాలని కోరినారు.

ఎఫ్ పి ఓ ద్వారా ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వహించవచ్చని అందుకు డైరెక్టర్ల మీద చాలా బాధ్యతలు ఉన్నాయని తెలియజేసినారు.

చిలుకూరు మండలంలో పాడి పశువులు గననియంగా ఉన్నాయని పాడి రైతులకు ఎఫ్ పి ఓ ద్వారా అన్ని విధాల ప్రోత్సాహం సహకారం అందుతాయని తెలియజేయాలని అన్నారు.

ఈ శిక్షణ ద్వారా మంచి అవగాహన కలుగుతుందని ఇలాంటి శిక్షణలు కొనసాగాలని సూచించి

ఈ ఓ నంద్యాల అఖిల్ రెడ్డి మాట్లాడుతూ

ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎఫ్ పి ఓ ద్వారా పాడి రైతులను బలోపేతం చేసి రైతులకు కావలసిన వనరులను సమకూర్చుకోవచ్చని అందుకు పాడి రైతులందరూ కూడా సభ్యులుగా చేరి రైతు లు అభివృద్ధి మరియు సంస్థను బలపడడానికి సహకరించాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ డైరెక్టర్లు

కొడారు రాము,

నెల్లూరి నాగేశ్వర రావు, కందుకూరి కృష్ణమూర్తి, పులగం ప్రభాకర్,ఉపేందర్, స్వాతి, శిరీష,లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల లెక్కింపు కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ...



క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట ఫిబ్రవరి 05

జిల్లాలో ఈనెల 11వ తేదిన మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, ఎన్నికల అనంతరం లెక్కింపుకు సంబంధించి లెక్కింపు కేంద్రాలను స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లెక్కింపు కేంద్రాల భద్రత ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పి నరసింహతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపుకు సంబంధించిన అన్ని రకాల సామాగ్రిలను మునుముందుగా సమకూర్చాలని లెక్కింపుకు వచ్చే ఉద్యోగులు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్ల చేయాలని కోరారు. భద్రతపరంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని కౌంటింగ్ జరిగే పరిసరాల చుట్టూ పౌరుల సంచారం నిషిద్ధ ఆజ్ఞలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామరావు , సూర్యాపేట, కోదాడ ఆర్డీవో లు వేణుమాధవ్, సూర్యనారాయణ డిఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమత్ రెడ్డి, సిఐ లు వెంకటయ్య, రాజశేఖర్, రామారావు, తహసీల్దార్ కృష్ణయ్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# గురుకుల సంక్షేమ హాస్టల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి...



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట ఫిబ్రవరి 5:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్, పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలో వసతి, సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట శివారు లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్, పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్,కిచెన్ షెడ్, లైబ్రరీ, ఇ క్లాస్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ రూమ్ లో విద్యార్థులకు వడ్డించుటకు తయారుచేసిన భోజనం, పప్పు, కూరలు, సాంబారు పరిశీలించారు, కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు, వంట సామాన్లు, కూరగాయలు వెలుతురు తగిలే విధంగా పైన టేబుల్ మీద ఉంచుకోవాలని అన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అన్నారు. తదుపరి తరగతి గదులను పరిశీలించి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో మాట్లాడారు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నా రు. హాస్టల్ భవనంలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిగ్రీ, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ లు ఐ.నీలా, అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుమారు 120 మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం.



- గత ప్రభుత్వం కుటుంబ పాలన ప్రభుత్వం.
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.
- రాష్ట్రంలో మూడు కోట్ల 17 లక్షల మందికి 13,600 కోట్ల ఖర్చుతో సన్న బియ్యం పంపిణీ.
- రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాం.
- కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఒక సానుకూలత ఉన్నది.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 05 ( గురునాథం జిల్లా బ్యూరో)

రాష్ట్రంలో సుమారు 120 మున్సిపల్ కార్పొరేషన్ లో, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పాగా వేస్తుందని సివిల్ సప్లై, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక పిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నివాసంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా కోదాడ ప్రజలు నన్ను నా సతీమణిని ఎంతో ఆత్మీయంగా ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు మేము ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎంతో కొంత నేను ముఖ్యపాత్ర పోషించడం కోదాడ నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అదిలాబాదు నుండి గద్వాల వరకు పరిగి నుండి కోదాడ వరకు సుమారు 120 మున్సిపాలిటీ కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని అన్నారు. ఈ 120 కార్పొరేషన్ మున్సిపాలిటీలలో 16న కాంగ్రెస్ చైర్మన్లు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిపాలన 24 గంటల అందుబాటులో ఉండి పాలన సాగిస్తుంది గతంలో కుటుంబ పరిపాలనలో ప్రజలు నలిగిపోయారు, హుజూర్ నగర్, కోదాడ ప్రజల దీవెనలుగా భావిస్తూ ఏడుసార్లు వరుసగా గెలిపించి ఆరుసార్లు ఎమ్మెల్యే ఒకసారి ఎంపీగా ఆదరించిన కోదాడ, హుజూర్ నగర్ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. రాజకీయాలలో నాకంటే ఎక్కువ పని చేసే నాయకులు చాలా తక్కువగా ఉన్నారని గుర్తు చేశారు. డిసెంబర్, 7 2023 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రెండు కోట్ల 80 లక్షల మందికి 12 కోట్ల ఖర్చుతో నాసిరకం దొడ్డిబియ్యం ఇచ్చేవారు ఆ బియ్యం ప్రజలు తినకుండా తక్కువ రేటుకు పక్కదారి పట్టిస్తున్నారని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగనే స్వతంత్ర భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడా లేనిది మొట్టమొదటిసారిగా మంచి క్వాలిటీ సన్న బియ్యం మూడు కోట్ల పదిహేడు లక్షల మందికి 13600 కోట్ల ఖర్చుతో ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలకు పౌరసరఫరాల ద్వారా సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో రైతులను సన్న రకాల వడ్లు పండించే విధంగా కింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తు ఆ వడ్లను రైతుల వద్ద నుండి కొని మన మిల్లులలోనే సన్న బియ్యం తయారుచేసి ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మా ప్రభుత్వం ఏర్పడగానే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యూ రేషన్ కార్డు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఒక సానుకూలత ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక కోదాడ నియోజకవర్గంలో 26 కోట్లతో వంద పడకల హాస్పటల్ నిర్మాణం, 2.5 కోట్లతో సిటీ స్కాన్, పెద్ద చెరువు అభివృద్ధి, ఓల్డ్ నేషనల్ హైవే విస్తీర్ణ, సెంట్రల్ లైటింగ్, 50 కోట్లతో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణం, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్కూల్స్ కాలేజెస్ కి నిధులు మంజూరు చేసామని తెలిపారు. కోదాడ నలుమూలలో నీరు ఉన్న ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేశామని, పాలేరు రిజర్వాయర్ నీరు మోతే కు తీసుకొచ్చామని, కోదాడలో 200 కోట్ల కేంద్ర నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టబోతున్నామని, 15 కోట్లతో రాష్ట్రంలో అధునాతనమైన బస్ స్టాండ్, బస్ డిపోని నిర్మాణం చేపడతామని, కోదాడ నుండి హైదరాబాదుకు ఏసీ బస్సులు ఏర్పాటు చేయిస్తానని, హుజూర్ నగర్ లో ప్రభుత్వ అగ్రికల్చర్ కాలేజీని గవర్నర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించామని, ఆర్ అండ్ బి, కోర్టు కొత్త భవనాలు, ప్రభుత్వ భవనాల ఆధునిక మౌలిక సదుపాయాలకు కృషి చేశామని, ప్రభుత్వం ఏర్పడింది 750 రోజులు అవుతున్న ఒక్కరోజు కూడా రెస్ట్ తీసుకోకుండా రాష్ట్రంలో ప్రజల అవసరాలను తెలుసుకొని ముందుకు పోతున్నామని అన్నారు. కోదాడ లో 14 వ వార్డులో బ్రిడ్జి, డ్రైనేజీలు పూర్తి చేస్తానని కోదాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# రోడ్డు ప్రమాదానికి కారణమైన స్కూల్ బస్

రోడ్డు ప్రమాదానికి కారణమైన స్కూల్ బస్ డ్రైవర్ కు ఏడాది జైలు శిక్ష మరియు రూ.2000 జరిమానా.

తీర్పు వెల్లడించిన కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ మహమ్మద్ ఉమర్ గారు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ అనంతగిరి ఫిబ్రవరి 5 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ అనంతగిరి మండల కేంద్రంలోని

2018 సంవత్సరం జనవరి నెలలో అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధి పాలారం తండా వద్ద స్కూల్ బస్సు, ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మరణించారు. కోదాడ పట్టణానికి చెందిన ప్రైవేటు స్కూల్ బస్సు నడుపుతున్న షేక్ హుస్సేన్ మియా అను అతను బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ పాలారం తండా గ్రామానికి చెందిన భూక్య కోటేశ్వరరావు అనే వ్యక్తి నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని డికొట్టడం జరిగినది.అని అనంతగిరి ఎస్ఐ నవీన్ తెలిపారు. ఈ ప్రమాద ఘటనలో భూక్య కోటేశ్వర రావు అక్కడికక్కడే మరణించగా మృతుని భార్య భూక్య మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ మంజునాథ రెడ్డి గారు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కేసు అభయోగ పత్రాలను ఆధారాలతో సహా గౌరవ న్యాయస్థానం నందు ఫైల్ చేయడం జరిగింది. ఈ యొక్క విషయంలో కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం యొక్క న్యాయమూర్తి గారు కేసు నందు సాక్షాదారాలను పరిశీలించి నిందితుడునీ అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా బస్సు నడపడం వల్ల ప్రమాదం జరిగి వ్యక్తి మరణించాడని నిర్ధారించి బస్సు డ్రైవర్ అయినా షేక్ హుస్సేన్ మియా కు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు 2,000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. 2,000 రూపాయలు చెల్లించని యెడల అదనంగా మరో మూడు నెలల పాటు సాధారణ జైలు శిక్ష ఉంటుంది అని తీర్పును వెలువరించినారు. ఈ యొక్క కేసు నందు ప్రాసిక్యూషన్ తరపున శ్రీ మహమ్మద్ గౌస్ పాషా ఏ పి పి గారు కేసును వాదించినారు. అందుకు పిసి వెంకటేశ్వర్లు సి డి ఓ గారు సహకరించినారు.

వివరాలను అనంతగిరి ఎస్సై నవీన్ వెల్లడించారు.



# ఢిల్లీ ప్రతీకారం తీర్చుకుంటుందా?




ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంది. యావత్ క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రాండ్ ఫినాలే పోరుకు వడోదరలోని బిసిఏ కోటంబి స్టేడియం వేదిక కానుంది. ఫిబ్రవరి 5, గురువారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ తుది యుద్ధంలో మాజీ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పట్టువదలని విక్రమార్కుడిలా వరుసగా నాలుగోసారి ఫైనల్ చేరిన ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. మైదానంలో కప్పు కోసం హోరాహోరీగా పోరాడే ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ, వెలుపల ప్రాణ స్నేహితులైన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్ సారథ్యంలో ఈ మ్యాచ్ జరుగుతుండటం విశేషం. ఈ సీజన్‌లో ఆర్సీబీ అద్భుత ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించగా, ఢిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై ఘనవిజయం సాధించి టైటిల్ వేటలో నిలిచింది. 2024 ఫైనల్‌లోనూ ఇవే రెండు జట్లు తలపడగా, అప్పట్లో స్మృతి సేన విజేతగా నిలిచి తొలి కప్పును ముద్దాడింది. ఇప్పుడు జెమీమా నేతృత్వంలోని ఢిల్లీ ఆ పాత ఓటమికి ప్రతీకారం తీర్చుకుని, తమ మొదటి టైటిల్ కలను నిజం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. ఆర్సీబీ తరపున కెప్టెన్ స్మృతి మంధాన 290 పరుగులతో సూపర్ ఫామ్‌లో ఉండగా, నాడిన్ డి క్లెర్క్ 15 వికెట్లతో బౌలింగ్‌లో వెన్నెముకగా నిలిచింది. మరోవైపు ఢిల్లీ జట్టులో షెఫాలీ వర్మ, లిజెల్ లీ మెరుపులు, యువ బౌలర్ నందిని శర్మ (16 వికెట్లు) ధాటికి అడ్డుకట్ట వేయడం ఆర్సీబీకి సవాలుగా మారనుంది. వడోదర పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్‌కే మొగ్గు చూపవచ్చు. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ మరియు జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. గతేడాది రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ ఈసారైనా 'చౌకర్స్' ముద్రను చెరిపేసుకుంటుందా? లేక 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ బెంగళూరు రెండోసారి చరిత్ర సృష్టిస్తుందా? అన్నది మరికొద్ది గంటల్లో తేలనుంది. మహిళల క్రికెట్ చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన ఈ టోర్నీలో ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరియు ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరగనున్న ఫైనల్ మ్యాచ్ ఒక యుద్ధాన్ని తలపిస్తోంది. ఈ కీలక పోరు కోసం వడోదర నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది, స్టేడియం పరిసర ప్రాంతాలన్నీ అభిమానుల కోలాహలంతో నిండిపోయాయి. ఇరు జట్ల మధ్య గత రికార్డులను పరిశీలిస్తే, ప్రతి మ్యాచ్ హోరాహోరీగా సాగడమే కాకుండా ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసింది. ముఖ్యంగా స్మృతి మంధాన నేతృత్వంలోని బెంగళూరు జట్టులో ఉన్న హిట్టర్లు ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సత్తా కలిగి ఉండగా, జెమీమా రోడ్రిగ్స్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు సమతూకంతో కూడిన బౌలింగ్ మరియు బ్యాటింగ్ విభాగాలతో బలంగా కనిపిస్తోంది. ఈ టోర్నీ అంతటా నిలకడగా రాణిస్తూ వచ్చిన సోఫీ డివైన్ మరియు ఎల్లిస్ పెర్రీ వంటి అంతర్జాతీయ స్టార్ల ఆటతీరు బెంగళూరు జట్టుకు పెద్ద బలం కానుంది. మరోపక్క ఢిల్లీ జట్టులో ఉన్న మెగ్ లానింగ్ వంటి అనుభవజ్ఞులైన క్రీడాకారిణుల సలహాలు, సూచనలు ఆ జట్టు విజయావకాశాలను మెరుగుపరుస్తున్నాయి. కేవలం ఆట పరంగానే కాకుండా, ఈ రెండు జట్ల మధ్య ఉన్న వ్యూహాత్మక పోరాటం కూడా ఆసక్తికరంగా మారింది. ఫీల్డింగ్ లో చేసే చిన్న పొరపాటు కూడా భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సీజన్ లో అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణికి దక్కే ఆరెంజ్ క్యాప్ రేసులో కూడా ఈ జట్ల సభ్యులే ఉండటం విశేషం. ప్రతి బంతికి ఉత్కంఠ రేపే ఈ పోరులో ఒత్తిడిని జయించిన జట్టుకే విజయం వరిస్తుందని క్రీడా పండితులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే టికెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడైపోవడంతో స్టేడియం కిక్కిరిసిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. టీవీల ముందు కోట్లాది మంది అభిమానులు తమ అభిమాన జట్టు గెలవాలని ప్రార్థనలు చేస్తున్నారు. గెలుపు ఎవరిని వరిస్తుంది, కప్పు ఎవరి సొంతం అవుతుంది అనే ఉత్కంఠకు మరికొద్ది గంటల్లో తెరపడనుంది. మహిళా క్రికెట్ స్థాయిని పెంచిన ఈ టోర్నీలో ఫైనల్ మ్యాచ్ చిరస్మరణీయంగా నిలిచిపోతుందని అందరూ ఆశిస్తున్నారు.

## ప్రాక్టీస్ అదుర్స్.. సఫారీ బెదుర్స్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియాకు అదిరిపోయే ప్రాక్టీస్ లభించింది. సౌతాఫ్రికాతో నవీ ముంబై వేదికగా బుధవారం జరిగిన ఏకైక ప్రాక్టీస్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 30 పరుగుల తేడాతో గెలుపొందింది. మరోసారి భీకరమైన బ్యాటింగ్‌తో భారత బ్యాటర్లు చెలరేగగా.. బౌలర్లు అద్వితీయమైన బౌలింగ్‌తో విజయాన్నందించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(20 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. తిలక్ వర్మ(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 45) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్(16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) తన జోరు కొనసాగించగా.. అక్షర్ పటేల్(23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35 నాటౌట్) దూకుడుగా ఆడాడు. ధాటిగా ఆడే క్రమంలో రింకూ సింగ్(13బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 16), ఔటవ్వగా.. హార్దిక్ పాండ్యా(10 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30) చెలరేగాడు. అభిషేక్ శర్మ(18 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 24) రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. సఫారీ బౌలర్లలో మార్కో జాన్సెన్, కార్బినో బోష్, అన్రిచ్ నోర్జ్, మఫకా తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లకు 210 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఎయిడెన్ మార్క్రమ్(19 బందుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 38), ర్యాన్ రికెల్టన్(21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), జాసన్ స్మిత్(23 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35), ట్రిస్టన్ స్టబ్స్(21 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 45 నాటౌట్), మార్కో జాన్సెన్(16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) రాణించారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(2/32) రెండు వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉన్నాడు. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ పరంగా టీమిండియా ప్రాక్టీస్ అదిరింది. భారత్ ధాటికి మరోసారి సౌతాఫ్రికా వణికింది.

## 14 ఏళ్ల వరల్డ్ రికార్డ్ బద్దలు!




భారత అండర్ 19 ఓపెనర్, హైదరాబాద్ ప్లేయర్ ఆరోన్ జార్జ్ చరిత్ర సృష్టించాడు. అండర్ 19 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఛేజింగ్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం జరిగిన సెమీఫైనల్లో (104 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115) సెంచరీ చేయడం ద్వారా ఆరోన్ జార్జ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో 14 ఏళ్ల వరల్డ్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. భారత మాజీ అండర్ 19 కెప్టెన్ ఉన్ముక్త్ చంద్ 2012 ఫైనల్లో ఆస్ట్రేలియాపై 111 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు నాకౌట్ మ్యాచ్ ఛేజింగ్‌లో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా ఉండగా.. తాజా మ్యాచ్‌లో ఆరోన్ జార్జ్ 115 పరుగులతో అతన్ని అధిగమించాడు. ఈ క్రమంలో యశస్వి జైస్వాల్(105) రికార్డ్‌ను కూడా ఈ హైదరాబాద్ కుర్రాడు బ్రేక్ చేశాడు. 2020 అండర్ 19 ప్రపంచకప్ సెమీఫైనల్లో పాకిస్థాన్‌పై యశస్వి జైస్వాల్ 105 పరుగులు చేశాడు. ఆరోన్ జార్జ్ అద్భుత సెంచరీకి తోడుగా వైభవ్ సూర్యవంశీ(33 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 68), ఆయుష్ మాత్రే(59 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 62) హాఫ్ సెంచరీలతో రాణించడంతో 311 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ 41.1 ఓవర్లలోనే ఛేదించింది. యూత్ వన్డే క్రికెట్ చరిత్రలోనే ఇది రికార్డ్ ఛేజ్. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 310 పరుగులు చేసింది. ఫైసల్ షినోజాదా(93 బంతుల్లో 15 ఫోర్లతో 110), ఉజైరుల్లా నియాజై(86 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 101 నాటౌట్) సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో దీపేష్ దేవంద్రైన్(2/64), కాన్షిక్ చౌహన్(2/55) రెండేసి వికెట్లు తీసారు. శుక్రవారం జరిగే ఫైనల్లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది. ఈ టోర్నీలో టీమిండియా ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడిపోలేదు. ఆరోన్ జార్జ్ పూర్తిపేరు ఆరోన్ జార్జ్ వర్గీస్. కేరళలోని కొట్టాయంలో జన్మించాడు. అయితే, వారి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. దాంతో అతను హైదరాబాద్‌లోనే పెరిగాడు. హైదరాబాద్‌లోని నాచారం 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన ఆరోన్ జార్జ్.. ప్రస్తుతం భవన్స్ కాలేజీలో బీకామ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఆరోన్ జార్జ్ తండ్రి పేరు ఈసో వర్గీస్. ఆయన కూడా క్రికెటర్ అవ్వాలని కలలు కన్నారు. కానీ సాధ్యం కాలేదు. దాంతో తన కొడుకు ద్వారా ఆ కలను నెరవేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఆయన మొదట పోలీస్ శాఖలో పనిచేసి, ఆ తర్వాత కార్పొరేట్ రంగంలోకి మారారు.

## ఆ తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం



పవర్ ప్లేలోనే భారత ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్ ఇచ్చిన క్యాచ్‌లను నేలపాలు చేయడం తమ ఓటమిని శాసించిందని అఫ్గానిస్థాన్ అండర్ 19 కెప్టెన్ మహబూబ్ ఖాన్ అన్నాడు. బౌలర్లు కూడా సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేకపోయారని, దాంతోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని చెప్పాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో బుధవారం జరిగిన రెండో సెమీఫైనల్లో అఫ్గానిస్థాన్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 310 పరుగుల భారీ లక్ష్యాన్ని అఫ్గానిస్థాన్ కాపాడుకోలేకపోయింది. 22 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వైభవ్ సూర్యవంశీ, 20 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఆరోన్ జార్జ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌లను అఫ్గాన్ ఫీల్డర్లు వదిలేసారు. దాంతో వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 68) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. ఆరోన్ జార్జ్(104 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115)సెంచరీతో కదం తొక్కాడు. దాంతో అఫ్గాన్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అఫ్గాన్ కెప్టెన్ మహబూబ్ ఖాన్.. ఈ తప్పిదాలతోనే 310 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయామని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ టోర్నీలో తమ జట్టు ప్రదర్శన పట్ల గర్వంగా ఉందని చెప్పాడు. ' 310 పరుగులు మంచి స్కోర్. కానీ తొలి పవర్ ప్లేలో మేం రెండు క్యాచ్‌లు వదిలేసాం. బౌలర్లు సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేకపోయారు. అందుకే మేం మ్యాచ్ ఓడిపోయాం. ఈ రోజు మా బ్యాటింగ్ చాలా బాగుంది. 310 పరుగులు చేయడం అనేది చాలా పెద్ద స్కోర్. కానీ ఈ రోజు మాకు కలిసిరాలేదు. ఫైసల్ అద్భుతమైన ఆటగాడు. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేశాడు. నియాజై కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆ అల్లా దయంతో ఫైసల్ భవిష్యత్తులో స్టార్ క్రికెటర్‌గా ఎదుగుతాడు. అతను చాలా కష్టపడుతాడు. భవిష్యత్తులో అతను తప్పకుండా గొప్ప ఆటగాడు అవుతాడు. ఉదయం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా ఏం మారలేదు. బౌలర్లు డిఫెండ్ చేసుకోవడానికి ఇది పెద్ద స్కోరే. కానీ ఈ రోజు మాకు కలిసిరాలేదు. ఈ టోర్నీలో మా జట్టు ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నాను. మేం సెమీ ఫైనల్ చేరడానికి చాలా కష్టపడ్డాం. అందుకు కెప్టెన్‌గా నేను గర్వపడుతున్నాను.'అని మహబూబ్ ఖాన్ చెప్పుకొచ్చాడు.

## ఆఫీసును బాంబులతో పేల్చేస్తాం



టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య నెలకొన్న వివాదం ఇప్పుడు మరో స్థాయికి చేరుకుంది. మైదానంలో జరగాల్సిన పోరు కాస్త ఇప్పుడు తీవ్రస్థాయి బెదిరింపులకు దారితీసింది. పాకిస్థాన్‌కు చెందిన ఓ ప్రముఖ యూట్యూబర్ ఏకంగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కార్యాలయాన్ని బాంబులతో పేల్చివేస్తామంటూ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడటం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో కలకలం రేపుతోంది. వివాదం ముదిరిందిలా! ఫిబ్రవరి 15న శ్రీలంకలోని కొలంబోలో భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. అయితే ఐసీసీ దీనిపై తీవ్రంగా స్పందించింది. ఒకవేళ పాక్ జట్టు మ్యాచ్ ఆడకపోతే భారీ జరిమానాతో పాటు అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిషేధించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఐసీసీ తీసుకున్న ఈ కఠిన నిర్ణయంపై పాక్ అభిమానులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో అర్సాన్ నాసిర్ అనే పాకిస్థాన్ యూట్యూబర్ సుమారు 15 నిమిషాల నిడివి గల వీడియోను విడుదల చేశాడు. అందులో ఐసీసీ, బీసీసీఐ అధికారులపై అసభ్య పదజాలంతో విరుచుకుపడ్డాడు. "ఐసీసీ ఆఫీసు దుబాయ్‌లో ఉంది కాబట్టే అది సురక్షితంగా ఉంది. అదే గనుక భారత్‌లో ఉండి ఉంటే, మా వాళ్లు ఇప్పటికే ఆ ఆఫీసును, చుట్టుపక్కల ప్రాంతాన్ని బాంబులతో పేల్చివేసేవారు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ వీడియోలో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఐసీసీ ఛైర్మన్ జై షాపై అత్యంత నీచమైన రీతిలో కామెంట్స్ చేశాడు. గతంలో ఆసియా కప్ సందర్భంగా జరిగిన 'హ్యాండ్‌షేక్' వివాదాన్ని గుర్తు చేస్తూ దూషించాడు. ఈ వీడియోలో 'కామెడీ','హిలేరియస్ రివ్యూ' అని రాసి ఉన్నప్పటికీ, అతని మాట తీరు మాత్రం తీవ్రమైన బెదిరింపు ధోరణిలోనే ఉందని నెటిజన్లు మండిపడుతున్నారు. ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఒకవేళ పాకిస్థాన్ ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తే ఆ దేశ క్రికెట్ బోర్డు (గ్రాజదీ) భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. దాదాపు 35 మిలియన్ డాలర్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. ఐసీసీ నుంచి పాకిస్థాన్‌కు వచ్చే వార్షిక ఆదాయ వాటాను నిలిపివేయవచ్చు. అంతర్జాతీయ టోర్నమెంట్ల నుంచి పాక్‌ను బహిష్కరించే వీలుంది. ప్రస్తుతం పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ.. తెర వెనుక ఐసీసీ, పీసీబీ అధికారుల మధ్య చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి.




# స్లీవ్‌లెస్ డెనిమ్ ఫ్రాక్‌లో సాయి ధన్శిక..

సూపర్‌స్టార్ రజనీకాంత్ బ్లాక్‌బస్టర్ హిట్ 'కబాలి' చిత్రంలో తనదైన నటనతో మెప్పించి, 'యోగి' పాత్రలో ప్రేక్షకులకు సుపరిచితురాలైన బహుముఖ ప్రజ్ఞాశాలి సాయి ధన్శిక, ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా ఒక సరికొత్త సెన్సేషన్‌కు తెరతీసింది. కేవలం నటనలోనే కాకుండా తన స్టైలిష్ అప్పియరెన్స్‌తో ఎప్పుడూ ట్రెండ్‌లో ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా పోస్ట్ చేసిన ఫోటోషూట్ నెటిజన్ల మనసు దోచుకుంటోంది. ముఖ్యంగా ఆమె ధరించిన స్లీవ్‌లెస్ డెనిమ్ ఫ్రాక్ ఆమె పర్సనాలిటీకి సరిగ్గా సరిపోవడమే కాకుండా, ఒక మోడ్రన్ మరియు క్లాసీ లుక్‌ను తలపిస్తోంది. ఈ ఫోటోలలో సాయి ధన్శిక తన సహజమైన అందానికి తోడు, అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శిస్తూ కెమెరాకు ఇచ్చిన ఫోజులు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. సాధారణంగా డెనిమ్ అంటే రఫ్ అండ్ టఫ్ లుక్ అని అనుకుంటారు కానీ, ధన్శిక ఆ డెనిమ్ వేర్‌ను ఎంతో గ్రేస్‌ఫుల్‌గా క్యారీ చేస్తూ ఒక కొత్త ఫ్యాషన్ గోల్‌ను సెట్ చేసింది. తన కళ్ళలో ఉన్న కాన్ఫిడెన్స్, బాడీ లాంగ్వేజ్‌లో ఉన్న పద్ధతి చూస్తుంటే ఆమె ఒక ప్రొఫెషనల్ మోడల్‌ను తలపిస్తోంది. ఈ ఫోటో షూట్ చూసిన నెటిజన్లు "బ్యూటీ ఇన్ బ్లూ", "కబాలి కూతురు అదరగొట్టింది" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తమిళంతో పాటు తెలుగులోనూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ధన్శిక, ఈ గ్లామరస్ ఫోటోలతో తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించింది. కేవలం వెండితెరపైనే కాకుండా ఇలాంటి క్రేజీ ఫోటోషూట్‌లతో అభిమానులతో నిత్యం టచ్‌లో ఉండే ఆమె, తదుపరి ప్రాజెక్ట్‌ల కోసం తనను తాను ఎంతగా సిద్ధం చేసుకుంటుందో ఈ ఫోటోలే నిదర్శనం. సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలోనే వేల సంఖ్యలో లైకులు సాధిస్తున్న ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈ స్టైలిష్ లుక్ కేవలం ఫ్యాషన్ ప్రియులనే కాకుండా సినీ ప్రియులను కూడా ఆకట్టుకుంటోంది. గ్లామర్ మరియు ఎలిగెన్స్ కలగలిసిన సాయి ధన్శిక లేటెస్ట్ డెనిమ్ లుక్ నిజంగానే నెట్టింట ఒక హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫోటోషూట్ ద్వారా ఆమె మరోసారి వార్తల్లో నిలిచింది. తన సహజమైన నటనతో పాటు ఇలాంటి అద్భుతమైన లుక్స్‌తో సాయి ధన్శిక తన ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుంటోంది. సాయి ధన్శిక కేవలం ఒక నటిగానే కాకుండా, తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకున్న ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఎదుగుతోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ తాజా ఫోటోషూట్‌లో ఆమె చూపించిన వైవిధ్యం, ముఖ్యంగా ఆ డెనిమ్ అవుట్‌ఫిట్‌లో ఆమె పలికించిన హావభావాలు, ఒక మామూలు ఫోటోషూట్‌ను మాస్టర్‌పీస్‌గా మార్చేశాయి. సాధారణంగా 'కబాలి' వంటి యాక్షన్ ఓరియెంటెడ్ రోల్స్‌లో ఆమెను చూసిన ప్రేక్షకులకు, ఈ గ్లామరస్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఒక స్వీట్ సర్ప్రైజ్ అని చెప్పవచ్చు. ఆమె తన కేశాలంకరణ నుంచి ధరించిన యాక్సెసరీస్ వరకు ప్రతి చిన్న విషయంలోనూ తీసుకున్న జాగ్రత్తలు ఈ ఫోటోలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి, ఇది ఆమెకు తన వృత్తి పట్ల ఉన్న అంకితభావాన్ని చాటిచెబుతోంది. ఈ డెనిమ్ ఫ్రాక్ లుక్ ద్వారా ఆమె యువతకు ఒక కొత్త ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌ను పరిచయం చేసింది, అది అటు మోడ్రన్‌గానూ, ఇటు సౌకర్యవంతంగానూ ఉంది. గ్లామర్ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కేవలం అందం మాత్రమే సరిపోదని, సరైన ఆటిట్యూడ్ కూడా ఉండాలని ధన్శిక తన ప్రతి ఫోజులోనూ నిరూపిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఈ ఫోటోలు షేర్ చేసిన కొద్దిసేపటికే సెలబ్రిటీల నుంచి సైతం ప్రశంసలు దక్కడం విశేషం. ఆమె ఫిట్‌నెస్ పట్ల చూపే శ్రద్ధ, ఆ స్లీవ్‌లెస్ డ్రెస్సులో ఆమె టోన్డ్ బాడీని చూస్తుంటే అర్థమవుతోంది, ఇది చూస్తున్న ఎంతో మంది అభిమానులకు ఫిట్‌నెస్ గోల్స్ ఇస్తోంది. కేవలం గ్లామర్ కోసమే కాకుండా, తన ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు రీఇన్వెంట్ చేసుకుంటూ, కొత్తదనానికి తానెప్పుడూ సిద్ధమే అని ఆమె సంకేతాలు పంపుతోంది.



## అల్లు అర్జున్ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టిన రష్మిక..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ షూటింగ్ ప్రస్తుతం ముంబైలో శరవేగంగా జరుగుతోంది. ఇందులో నటించే హీరోయిన్ల గురించి అనేక వార్తలు ప్రచారంలో ఉన్నాయి. దీపికా పదుకునేతో పాటుగా మరో ముగ్గురు నలుగురు కథానాయికలు కనిపించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రష్మిక మందన పేరు తెర మీదకు వచ్చింది. తాజాగా ఆమె సెట్స్ లో అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. AA22XA6 అనే వర్కింగ్ టైటిల్ తో సెట్స్ మీదకు వెళ్లిన ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచరస్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. అందుకే ఏ చిన్న న్యూస్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాలో నటించే హీరోయిన్ల గురించి ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అల్లు అర్జున్ 'AA 22' సినిమాలో స్టార్ కాస్టింగ్, టాప్ నాచ్ టెక్నీషియన్స్ భాగం అవుతున్నారు. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొనే హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటుగా మరో ముగ్గురు కథానాయికలు ఈ చిత్రంలో నటించనున్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే తాజాగా రష్మిక ఈ మూవీ షూటింగ్ లో జాయిన్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక మందన మంగళవారం బన్నీ–అట్లీ సినిమా సెట్స్‌లో చేరిందని, ముంబైలో షూటింగ్ జరుగుతోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భలతో కలిసి రష్మిక చిత్రీకరణలో పాల్గొంటోందని పేర్కొంది. నెల రోజుల పాటు ప్లాన్ చేసిన ఈ షెడ్యూల్‌లో కొన్ని కీలకమైన యాక్షన్ సీన్స్, ఎమోషనల్ సన్నివేశాలను షూట్ చేయనున్నారని తెలిపింది. రమ్య కృష్ణ, యోగి బాబు వంటి మరికొందరు నటీనటులు ఈ ప్రాజెక్ట్ లో భాగం అవుతున్నారని నివేదించింది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లో పెళ్లి చేసుకుందని జోరుగా ప్రచారం సాగుతోంది. వివాహ వేడుక కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు కొన్ని వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి రెండో వారం వరకూ అల్లు అర్జున్ మూవీ షూటింగ్ కోసం రష్మిక డేట్స్ ఇచ్చిందని, ఆ తర్వాత వెడ్డింగ్ కోసం బ్రేక్ తీసుకుంటుందని ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. బన్నీ – రష్మిక కలిసి నటించిన 'పుష్ప: ది రైజ్', 'పుష్ప 2: ది రూల్' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. అందుకే వీరిద్దరి కాంబోపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అల్లు అర్జున్ కి నేషనల్ క్రష్ లక్కీ చార్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. మరోవైపు దీపికా తనకు లక్కీ చార్మ్ అని అట్లీ చెబుతున్నారు. కాకపోతే రష్మిక ఈసారి పూర్తిగా భిన్నమైన పాత్ర పోషిస్తోందని, ఆమె నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయనటువంటి క్యారెక్టర్ ఇదని, ఒక మోస్ట్ ఛాలెంజింగ్ రోల్ లో కనిపిస్తుందని అంటున్నారు. ఇందులో నిజమెంతనేది తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే. ('AA22×A6') మూవీ ప్యారలల్ యూనివర్స్ కథాంశంతో వరల్డ్ క్లాస్ టెక్నాలజీతో విజువల్ వండర్ గా తీర్చిదిద్దుతున్నారని తెలుస్తోంది. ఇందులో అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్ లో కనిపించనున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రం కోసం లాస్ ఏంజిల్స్ కు చెందిన ప్రముఖ స్పెషల్ ఎఫెక్ట్స్ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ వీడియో సినిమా ఎలా ఉంటుందనేది శాంపిల్ గా చూపించింది. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## జర్నలిస్ట్‌కు యాటిట్యూడ్ స్టార్ సీరియస్ వార్నింగ్



యాటిట్యూడ్ స్టార్‌గా పాపులర్ అయిన చంద్రహాస్.. ఇటీవల తన 'బరాబర్ ప్రేమిస్తా' సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో పాడిన ఒక పాట తీవ్ర వివాదానికి దారితీసింది. అసభ్య పదజాలంతో పాట పాడారన్న విమర్శలపై చంద్రహాస్ ఘాటుగా స్పందించాడు. తనను ఇన్నేళ్లుగా ట్రోల్ చేసినప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించాడు. తన కుటుంబ సభ్యులను, నిర్మాతలను కించపరిచేలా మాట్లాడిన ఓ జర్నలిస్టుకు చంద్రహాస్ సీరియస్ వార్నింగ్ ఇచ్చాడు. 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని, లేదంటే లీగల్ గా ముందుకెళ్తానని హెచ్చరించాడు. కేవలం సినిమాకి బజ్ కోసమే అలా పాడానని చంద్రహాస్ చెబుతున్నాడు. సీరియల్ నటుడు ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్ హీరోగా పరిచయమైన సంగతి తెలిసిందే. తొలి ప్రయత్నంగా 'రామ్ నగర్ బన్నీ' అనే చిత్రంలో నటించిన చంద్రహాస్.. ఆ మూవీ ప్రమోషన్స్ లో చూపించిన యాటిట్యూడ్ తో 'యాటిట్యూడ్ స్టార్'గా మారిపోయాడు. అదే ట్యాగ్ ని తన పేరుకి జోడించుకొని ఇప్పుడు 'బరాబర్ ప్రేమిస్తా' అనే సినిమాతో అదృష్టాన్ని పరీక్షించుకోడానికి వస్తున్నాడు. ఈ మూవీ ప్రమోషన్స్ లో అతడు పాడిన ఓ పాట వివాదాస్పదంగా మారింది. దీనిపై చంద్రహాస్ స్పందిస్తూ ఓ వీడియో రిలీజ్ చేశాడు. 'బరాబర్ ప్రేమిస్తా' సినిమా విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో, ఇటీవల హైదరాబాద్ లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రహాస్ స్టేజ్‌పై ఓ సాంగ్ పాడారు. అసభ్యకరమైన పదాలతో రాసిన ఈ పాట సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యులు, మహిళల ముందే బూతు పదాలతో పాట పాడటంతో యాటిట్యూడ్ స్టార్ పై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. అయితే తాను వాడిన రెండు అసభ్యకర పదాల విషయంలో వెనక్కి తగ్గేదేలేదని అంటున్నాడు చంద్రహాస్. ఈ సందర్భంగా తనని విమర్శించిన ఓ జర్నలిస్టుకు వార్నింగ్ ఇచ్చాడు. ఈ మేరకు తాజాగా ఓ వీడియో రిలీజ్ చేశాడు. "నేను స్టేజ్ మీద పాడిన పాట ఇప్పుడు ఎంతో వైరల్ అవుతోంది. ఆ పాట నచ్చిన వారు ఎంజాయ్ చేయండి. కానీ నచ్చని వాళ్ళకి నేను మాత్రం సారీ చెప్పను. ఎందుకంటే, మీ మనోభావాలు ఇప్పుడు హర్ట్ అయ్యాయేమో.. నాకు ఎప్పుడో హర్ట్ అయ్యాయి. ఇన్ని సంవత్సరాలుగా వందల వేల పదాలు, ఎన్నో బూతులు నా మీద వాడారు. ఎన్నో సార్లు ఎన్నో సందర్భాల్లో రీజన్ లేకుండా, అసలు నా తప్పే లేకుండా నన్ను అన్నారు. అప్పుడు ఏమైంది?. మీ సమాజంలో వాడాల్సిన మాటలు, బూతులు అప్పుడు ఏమైపోయాయి?. మీరు నాపై వాడిన పదాల్లో, నేను రెండు పదాలు మాత్రమే తీసుకున్నాను. నిజంగా చెప్పాలంటే అవేమీ అంత పెద్ద పదాలు కాదు. 'నా జోలికి వస్తే పగిలిపోద్దిరా' అని ఆ పాటలో చెప్తున్నాడు అంతే. నేను ఆ పదాలకు కట్టుబడి ఉన్నాను. నా దగ్గరికి వచ్చి అని చూడండి.. మీకు తెలుస్తుంది" అని చంద్రహాస్ అన్నాడు. "ఇలాంటివి అమ్మా నాన్నలు నేర్పించరు. నేను మీ దగ్గర నుంచే నేర్చుకున్నాను. అవి తిరిగి రెండు అంటే నన్ను విమర్శిస్తున్నారు. మెయిన్ గా అశోక్ కుమార్ వేముల.. నీకు 24 గంటలు టైం ఇస్తున్నా. నీ నుంచి నాకు 24 అవర్స్ లో క్షమాపణలు రాకపోతే, దీన్ని నేను ఎంత చేయాలో అంత చేస్తా. ఇంతవరకు నన్ను ఎంత ట్రోల్ చేసినా, ఒక మీమర్ ని గానీ ట్రోలర్ కానీ నేను ఏమీ అనలేదు. ఎప్పుడూ రియాక్ట్ అవ్వలేదు. బాధని వ్యక్తం చేయలేదు.. ఎక్కడా సింపతీ కోరుకోలేదు. కంప్లైంట్ ఇవ్వడం గానీ, దాన్ని రచ్చ చేయడం గానీ చేయలేదు. ఎందుకంటే ఎవరు ఏమన్నా, వారు నన్నే అన్నారు.

## నటి వాహిని కన్నుమూత..



సీనియర్ నటి వాహిని కన్నుమూశారు. గత కొంతకాలంగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె.. బుధవారం విజయనగరంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ నటి కరాటే కళ్యాణి ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఆమె మృతి పట్ల సినీ అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో పలు చిత్రాలతో పాటు అనేక సీరియల్స్‌లో నటించిన వాహిని ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నటి వాసవి (పద్మ) అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న ఆమె, బుధవారం తన స్వస్థలమైన విజయనగరంలో తుదిశ్వాస విడిచారు. నటి కరాటే కళ్యాణి సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని తెలియజేశారు. పద్మక్కను కాపాడుకోవాలని ప్రయత్నం చేసినా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. "వాహిని అక్కా(పద్మక్క).. నిన్ను కాపాడాలి అని చాలా ప్రయత్నం చేశాను. కొద్దిసేపటి క్రితం తన జన్మస్థలం అయిన విజయనగరంలో స్వామిని చేరుకుంది. మొన్న చెప్పేశారు ఇక కష్టం అని, ఊరికి తీసుకువెళ్ళిపోయారు అంట.. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. సద్గతి ఓం శాంతి. మేము నిన్ను ఎంతో మిస్ అవుతున్నాం పద్మక్క. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను" అని కరాటే కళ్యాణి తన ఫేస్ బుక్ లో పోస్ట్ పెట్టారు. వాహిని మరణ వార్త తెలియడంతో, పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు సంతాపం తెలియజేస్తున్నారు. 1978లో విజయనగరంలో జన్మించిన నటి వాహిని .. టీవీ, సినీ రంగాల్లో జయ వాహిని పేరుతో ప్రసిద్ధి చెందారు. చిన్న పాత్రలతో కెరీర్‌ను ప్రారంభించిన ఆమె.. అనేక తెలుగు, తమిళ చిత్రాల్లో నటించారు. సినిమాలతో పాటుగా సీరియల్స్ తోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సినీ ఇండస్ట్రీలో కంటే టీవీ టీవీ సీరియల్స్‌లోనే ఆమె ప్రయాణం సాఫీగా సాగిందని చెప్పాలి. ఎక్కువగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలే ఆమెకు పేరు తెచ్చిపెట్టాయి. 2019లో 'రఘుపతి వెంకయ్య నాయుడు' చిత్రంలో వీకే నరేష్ సరసన నటించిన ఆమె.. చివరగా 'బహిర్భూమి' అనే సినిమాలో కనిపించారు. వాహిని గత కొన్నేళ్లుగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. దాంతో నటనకు దూరమయ్యారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలియజేస్తూ నటి కరాటే కళ్యాణి ఓ పోస్ట్ పెట్టడంతో, ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వాహిని తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, విజయనగరంలో ఆమె ఇంటి పక్కనే ఉండేవారమని కళ్యాణి తెలిపారు. ఎన్నో పాత్రలు చేసినా, జీవన్మరణ యుద్ధంలో ఉన్న వాహినికి మన సహాయం అత్యవసరమన్నారు. తెరపై మనల్ని అలరించిన నటి నిజజీవితంలో ప్రాణాలతో పోరాడుతున్నప్పుడు, అందరం కలిసి చేయూత ఇవ్వాలని ఆర్థిక సాయం చేయమని కరాటే కళ్యాణి కోరింది. దీంతో కొంతమంది తమవంతు సహాయం చేశారు. అయినప్పటికీ వాహిని ఆరోగ్యం విషమించడంతో వైద్యులు ఇంటికి తీసుకెళ్లమని చెప్పారని, అలా స్వస్థలం విజయనగరం వెళ్ళిన ఆమె బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారని కరాటే కళ్యాణి తెలిపారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com